సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి ...

బుధవారం 26 ఫిబ్రవరి 2025 , పేజీలు 06

అదిలాబాద్ - మంచిర్యాల
సూర్య దినపత్రిక
www.suryaa.com
★ నిర్మల్ ★ కొమురంభీం ఆసిఫాబాద్







ఆధ్యాత్మికం

సంగమేశ్వరం

3 లో

# ఓటర్లకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు



**- జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**ఆసిఫాబాదు బ్యూరో,సూర్య మేజర్ న్యూస్ :**

ఈ నెల 27వ తేదీన జరగనున్న మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ నియోజకవర్గాల ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎన్నికల పోలింగ్ లో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మంగళవారం జిల్లాలోని వాంకిడి మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ రోజున ఓటర్ల సౌకర్యం కొరకు పోలింగ్ కేంద్రాలలో త్రాగునీరు, ఓ.ఆర్.ఎస్.ప్యాకెట్లు,షామియానా, మూత్రశాలలు,వెలుతురు,ఫ్యాన్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ రియాజ్ అలీని ఆదేశించారు.దివ్యాంగ ఓటర్ల కొరకు వీల్ చైర్,ర్యాంప్ ఏర్పాట్లు చేయాలని, ఇలాంటి సమస్యలు తలెత్తకుండా పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఉపాధ్యాయ,పట్టభద్రుల కొరకు పోలింగ్ కేంద్రంలో వేరువేరుగా కంపార్ట్మెంట్లు ఉన్నందున ఆయా గదులలో వెలుతురు ఉండేలా చూడాలని, అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేసే విధంగా సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలోవాంకిడిసి.ఐ.,ఎస్.ఐ., పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సామాగ్రి పంపిణీకి సిద్ధం



**- జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ నియోజకవర్గాల పట్టభద్రులు, ఉపాధ్యాయ శాసనమండలి సభ్యుల ఎన్నికలలో భాగంగా ఈ నెల 27వ తేదీన ఉదయం 8 గం.ల నుండి సాయంత్రం 4 గం.ల వరకు జరుగనున్న పోలింగ్ కొరకు బ్యాలెట్ బాక్స్లు, ఎన్నికల సామాగ్రి పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాసరావు, హరికృష్ణలతో కలిసి బ్యాలెట్ బాక్స్లు, సామాగ్రిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 27న జరుగునున్న శాసనమండలి సభ్యుల ఎన్నికల పోలింగ్ నిర్వహణ కొరకు ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని, పట్టభద్రుల ఎన్నికల కొరకు 48 జంబో బ్యాలెట్ బాక్స్లు కేటాయించగా అందులో 8 అదనపు బాక్స్లు, 48 స్మాల్ బ్యాలెట్ బాక్స్లు కేటాయించగా అందులో 8 అదనపు బాక్స్లు, ఉపాధ్యాయుల ఎన్నికల కొరకు 44 స్మాల్ బ్యాలెట్ బాక్స్లు కేటాయించగా అందులో 8 అదనపు బాక్స్లను కేటాయించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 40 పట్టభద్రులు, 18 ఉపాధ్యాయం ఎన్నికల కొరకు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ నెల 26వ తేదీన ఉదయం 10 గం?లకు ర్యాండమైజేషన్ ప్రక్రియలో కేటాయించిన ప్రకారంగా బ్యాలెట్ బాక్స్లు, ఇతర సామాగ్రి పంపిణీ చేయడం జరుగుతుందని, భద్రతా చర్యల మధ్య పోలింగ్ కేంద్రాలకు తరలించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, కలెక్టరేట్ పరిపాలన అధికారి రాజేశ్వర్, ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను

# పకడ్బందీగా నిర్వహించాలి

**- జిల్లా పాలనాధికారి రాజర్షి షా**

**ఆదిలాబాదు,సూర్య మేజర్ న్యూస్ :**

కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం జిల్లా కలెక్టర్ రాజర్షి



షా అదనపు కలెక్టర్ శ్యామలాదేవితో కలసి సంబంధిత శాఖల అధికారులతో సమావేశమై పరీక్షల నిర్వహణ ఏర్పాట్ల పై సమీక్ష జరిపారు.

## మహిళల సంక్షేమంపై

# ప్రత్యేక చర్యలు

2లో

**- జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డా.హరీష్ రాజ్**



# ఎమ్మెల్సీ ఎన్నికల బ్యాలెట్ బాక్స్‌ల రాండమైజేషన్ ప్రక్రియను పరిశీలించిన

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**

**నిర్మల్ ఫిబ్రవరి 25, సూర్య మేజర్ న్యూస్**

స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో మంగళవారం ఉపాధ్యాయ పట్టభద్రుల, ఎమ్మెల్సీ ఎన్నికలకు వినియోగించే బ్యాలెట్ బాక్సుల రాండమైజేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ తో కలిసి ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పరిశీలించారు. అనంతరం ఇక్కడ ఏర్పాటుచేసిన పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బ్యాలెట్ బాక్స్‌ల రాండమైజేషన్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పోస్టల్ బ్యాలెట్ ఎన్నికలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలన్నారు. ఎన్నికల సిబ్బందికి అందించబోవు ఎన్నికల సామాగ్రిని పరిశీలించారు. 25 మంది సూక్ష్మ పరిశీలకుల ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేశారు. ఎన్నికల సామాగ్రిని రవాణా చేసే వాహనాలన్నింటికీ జిపిఎస్ ట్రాకింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎన్నికల నిర్వహణలో కండిషన్లో ఉన్న వాహనాలను వినియోగించాలన్నారు. అదనంగా వాహనాలను, సిబ్బందిని సిద్ధంగా ఉంచుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో నిర్మల్,




బైంసాల ఆర్డిఓలు రత్న కళ్యాణి, కోమల్ రెడ్డిలు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస్, తహసిల్దార్ రాజు, పలు రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

## - జిల్లా పాలనాధికారి రాజర్షి షా.

**మొదటి పేజీ తరువాయి...**

ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ వచ్చే మార్చి నెల 5 వ తేదీ నుండి 25 వ తేదీ వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రతి రోజు ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు జరుగుతాయని తెలిపారు.ఇంటర్ పరీక్షలకు మొత్తం 18880 మంది విద్యార్థులు హాజరు కానుండగా, 31 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని,గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు పరీక్షల సమయాలకనుగుణంగా రవాణా సదుపాయం అందుబాటులో ఉండేలా బస్సులు నడిపించాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు.పరీక్షలు జరిగే సమయంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా చూడాలని ట్రాన్స్ కో ఎస్.ఈ కు సూచించారు. నిర్ణీత సమయానికి సకాలంలో ప్రశ్నపత్రాలు కేంద్రాలకు చేర్చాలన్నారు. పోస్టల్ అధికారులు ప్రశ్నా పత్రాలను జాగ్రత్తగా తరలించాలని, మెడికల్ క్యాంప్ ఏర్పాటు, పరీక్షా కేంద్రాల కు సెల్ ఫోన్లు అనుమతిలేదని స్పష్టం చేశారు.సెల్ ఫోన్లు,తదితర పరికరాలు పరీక్షా కేంద్రానికి అనుమతిలేదని ముందుగానే విద్యార్థులకు తెలపాలని అన్నారు.పరీక్షలు ప్రారంభం అయ్యే సమయానికి ముందే విద్యార్థులు తమకు కేటాయించబడిన పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పరీక్షలను సజావుగా కొనసాగేలా సమన్వయంతో పని చేయాలని అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్లను మూసి వేయించాలని,144 సెక్షన్ అమలు చేయాలని, పోలీస్ బందోబస్తు, తదితర ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రంలోనూ తప్పనిసరిగా తాగునీటి వసతి అందుబాటులో ఉంచాలని,పరిశుభ్రమైన వాతావరణం నెలకొనెలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలను ఎగ్జామ్ సెంటర్లలో నియమిస్తూ, ఫస్ట్ ఎయిడ్ కిట్ అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. కాపీయింగ్‌కు ఆస్కారం లేకుండా సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను కట్టుదిట్టమైన పర్యవేక్షణ జరపాలని, ప్రశాంత వాతావరణంలో సజావుగా పరీక్షలు జరిగేలా ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో సమీక్షా సమావేశంలో డీఎస్పీ జీవన్ రెడ్డి,డీఐఈఓ రవీందర్, జిల్లా విద్యాశాఖ అధికారి ప్రణీత, పరీక్షల విభాగం గణేశ్, ధన్ రాజ్, శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మహిళల సంక్షేమంపై ప్రత్యేక చర్యలు

### - జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డా.హరీష్ రాజ్

**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :**

మహిళల సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డా? హరీష్ రాజ్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆరోగ్య మహిళా కేంద్రాన్ని సందర్శించి వార్డులు, ల్యాబ్, మందుల నిల్వలు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ మహిళల సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఆరోగ్య మహిళా కేంద్రంలో అనారోగ్యంతో బాధపడుతున్న మహిళలకు పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉ చితంగా ఇవ్వడం జరుగుతుందని, ఆరోగ్యం కొరకు పాటించవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని, వైద్యులు, సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాసిపేటను 100 శాతం అక్షరాస్యత మండలంగా తీర్చిదిద్దాలి

### - జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి

**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలోని కాసిపేట మండలాన్ని 100 శాతం అక్షరాస్యత మండలంగా తీర్చిదిద్దేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా



కార్యాలయాల భవన సముదాయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ, జిల్లా వయోజన విద్యాధికారి ఎ. పురుషోత్తం, ఎస్.సి. కార్పొరేషన్ ఈ.డి, దుర్గాప్రసాద్, జిల్లా రవాణా అధికారి సంతోష్ కుమార్ లతో కలిసి పయోజన విద్యాశాఖ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం కాసిపేట మండలాన్ని 100 శాతం అక్షరాస్యత మండలంగా తీర్చిదిద్దేందుకు సంబంధిత శాఖల సమన్వయంతో కృషి చేస్తున్నామని తెలిపారు. కాసిపేట మండలంలోని నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చుదానికి వాలంటీర్లను గుర్తించి తగు చర్యలు తీసుకోడం జరుగుతుందని తెలిపారు. 100 రోజులలో 100 శాతం అక్షరాస్యత సాధించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డి.ఆర్.పి.లు కొండ జనార్ధన్, కె. సుమన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో వీధి కుక్కల బెడద నుంచి

# ప్రజలకు రక్షణ కల్పించాలి

### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

**నిర్మల్ ఫిబ్రవరి 25, సూర్య మేజర్ న్యూస్**

గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో వీధి కుక్కల బెడద నుంచి ప్రజలకు రక్షణ కల్పించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.మంగళవారం పట్టణంలోని ఆర్డిఓ కార్యాలయంలో కుక్కల దాడుల నుంచి ప్రజలకు రక్షణ కల్పించే అంశంపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజలకు వీధి కుక్కల నుంచి రక్షణ కల్పించే దిశగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నిర్మల్, ఖానాపూర్, బైంసా మున్సిపాలిటీలలో వీధి కుక్కల వల్ల ప్రజలు తీవ్ర సమస్యలు ఎదుర్కుటున్నందున వాటి నియంత్రణకు మున్సిపల్, వైద్యశాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి వాటి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. వీధి కుక్కలను పట్టుకునే బృందాలను ఏర్పాటు చేసి, వాటిని పునరావాసకేంద్రాలకు తరలించి, జనాభా నియంత్రణకు శస్త్రచికిత్సలు నిర్వహించాలని, అనంతరం వాటిని జనావాసాలకు దూరంగా రిజర్వు ఫారెస్ట్ లలో విడిచిపెట్టాలని సూచించారు. వీధి కుక్కల పట్టివేతకు సంబంధించిన వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని ఆదేశించారు. కుక్క కాట్లకు గురై ఆసుపత్రులకు వచ్చే బాధితులకు వ్యాక్సిన్లు వేసి, మెరుగైన చికిత్సలను అందించాలని అన్నారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో సంబంధిత వ్యాక్సిన్ లను సరిపడినన్ని అందుబాటులో ఉంచాలన్నారు. ప్రజలెవరు వీధి కుక్కల జోలికి వెళ్లకుండా ఉండాలని సూచించారు. వేసవికాలం సమీపిస్తున్నందున నీరు దొరకక కుక్కలు మరింత ఆగ్రహంతో ఉంటాయని, వాటికి పలు ప్రదేశాలలో త్రాగునీరు సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లు, ఈఈ పిఆర్ టి.శంకరయ్య, పశుసంవర్ధక అధికారి బాలిక్ అహ్మద్, నిర్మల్ మున్సిపాలిటీ డిఈ హరిభువన్, శానిటరీ ఇన్స్ పెక్టర్ దేవిదాస్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాతర ఏర్పాట్లను పరిశీలించిన ఏఎస్పీ చిత్తరంజన్

**వాంకిడి ఫిబ్రవరి 25సూర్య మేజర్ న్యూస్**

శివరాత్రిని పురస్కరించుకుని మండల కేంద్రంలోని చిక్లీ వాగు తీరంలో నిర్వహించే జాతర ఏర్పాట్లను అడిషనల్ ఎస్పీ చిత్తరంజన్ మంగళవారం పరిశీలించారు. జాతరలో ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా తగు భద్రత ఏర్పాట్లు తీసుకోవడం. జరుగుతుందని అన్నారు. ఆయన వెంట సీఐ సత్యనారాయణ, ఎస్సై ప్రశాంత్ ఉన్నారు.



## ప్రజాసేవలో నిమగ్నమై ఉండే నేతలకు మండలిలో అవకాశం కల్పించాలి

### - టిఆర్ఎస్వి మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు బడికల శ్రావణ్

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 25, సూర్య మేజర్ న్యూస్:**

ఫిబ్రవరి 27న జరగబోయే కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో సర్దార్ రవీందర్ సింగ్ కు మొదటి ప్రాధాన్యత (1) ఓటును వేసి గెలిపించాలని కోరిన బీఆర్ఎస్వి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బడికల శ్రావణ్. తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడు , న్యాయవాది, విద్యార్థి నాయకుడు, ప్రజాసమస్యలపై అవగాహన ఉన్న వ్యక్తిగా మంచి పట్టువున్న సౌమ్యుడు సర్దార్ రవీందర్ సింగ్. కరీంనగర్ జిల్లా మేయర్ గా, తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ గా ఎన్నో సంక్షేమ అభివృద్ధి పథకాలకు శ్రీకారం చుట్టారని అన్నారు. కేవలం ఒక్క రూపాయికే నల్ల కనెక్షన్, సరస్వతి ప్రసాదం, కుటుంబంలో పెద్దదిక్కు మృతి చెందితే దహన సంస్కారాలకు ఆర్థిక ఇబ్బందులకు గురికావడం చూసి దేశంలోనే ఎక్కడలేని విధంగా కేవలం ఒక్క రూపాయికే అంత్యక్రియల పథకానికి శ్రీకారం చుట్టడని అన్నారు. అంతేకాకుండా ఒక్క రూపాయికే నల్ల కనెక్షన్, సరస్వతి ప్రసాదం ఇంకా మరెన్నో పథకాలు అమలు చేశరని అన్నారు .ప్రజాసేవలో నిమగ్నమై ఉండే నేతలకు మండలిలో అవకాశం ఇస్తే ప్రశ్నించే గొంతుకనై గళమెత్తి పట్టభద్రుల హక్కుల కోసం పోరాడుతారని తెలిపారు. పట్టభద్రుల కోసం ఒక్క రూపాయికే 5 లక్షల వరకు ఇన్సూరెన్స్ భీమా పథకాన్ని స్వయంగా సర్దార్ రవీందర్ సింగ్ కల్పిస్తున్నారని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే నాయకులకు, ప్రజా సమస్యలపై పోరాడే నాయకులకు ఓటు వేయాలని కోరారు. విద్య అమ్ముకునేవాళ్ళు, వ్యాపారం చేసేవారు వద్దు, ఆలోచించి పట్టభద్రులు ఓటు వేయాలని, బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని పట్టభద్రుల మద్దతు తనకే ఉందని ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## కోరారు.డివైడర్ పనులు ఆపాలని నిరసన తెలిపిన స్థానిక ప్రజలు

**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 25, సూర్య మేజర్ న్యూస్.**

క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కుర్మపల్లి స్టేజ్ నుండి శ్రీనివాస గార్డెన్ వరకు నిర్మిస్తున్న 100 ఫీట్ల రహదారి నిర్మాణం జరుగుతున్న నేపథ్యంలో డివైడర్లు ఏర్పాటు చేస్తున్నారు. అందులో భాగంగానే రామకృష్ణాపూర్ ఎక్స్ రోడ్ నుండి అమ్మ గార్డెన్ వరకు డివైడర్ నిర్మించడం వల్ల కొత్త తిమ్మాపూర్ గ్రామానికి వెళ్లే ప్రజలకు దూర భారం ఏర్పడుతున్న నేపథ్యంలో మంగళవారం డివైడర్ పనులు ఆపాలని స్థానిక ప్రజలు నిరసన చేపట్టారు.డివైడర్ పనులు అడ్డుకున్నారు. ప్రజల సౌకర్యార్థం రహదారి పై అవసరమైన చోట యుటర్న్ లు కల్పించాలని స్థానిక ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి దృష్టికి తీసుకెళ్లినా సరే నిర్మాణాలు యధావిధిగానే జరుగుతున్నాయని, అవసరమైన చోట యూటర్న్ నిర్మించడం లేదని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకొని కొత్త తిమ్మాపూర్ వెళ్లే రహదారి దగ్గర యూటర్న్ ఏర్పాటు చేసేలా చొరవ తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. లేనిపక్షంలో రహదారిపై బైఠాయించి నిరసన కార్యక్రమాలు చేపడతామని అంటున్నారు.



## రైతులు భూసార పరీక్షలు చేయించుకోవాలి

**మందమర్రి, ఫిబ్రవరి 25, సూర్య మేజర్ న్యూస్.**

రైతులు భూసార పరీక్షలు చేయించుకోవాలని, వాటి వల్ల భూమిలోని లోపాలను తెలుసుకోవచ్చని వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి, పొలాస వ్యవసాయ కళాశాల విద్యార్థులు తిరుపతి, శ్రీధర్ లు రైతులకు సూచించారు. మంగళవారం మందమర్రి మండలం శంకరపల్లిలో రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో రైతులకు భూసార పరీక్షల వల్ల కలిగే ప్రయోజనాలు, మట్టి పరీక్షకు నమూనా సేకరించు విధానం, పరీక్ష అనంతరం రైతులకు అందించు సాయిల్ హెల్త్ కార్డులు, హెల్త్ కార్డుల ద్వారా అందించు సమాచారం, నేల ఆరోగ్యాన్ని ఎలా పెంపొందించవచ్చు అనే తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూసార పరీక్షలు చేయించుకోవడం వల్ల ఎరువుల ఖర్చు తగ్గించుకోవచ్చని, అట్టి భూమికి కావలసిన ఎరువులు మాత్రమే వాడి అధిక దిగుబడులు పొందవచ్చని సూచించారు. రైతులు రసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గించి సేంద్రియ వ్యవసాయం వైపు దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజేష్, మాజీ సర్పంచ్ సల్లూరి సది, కారొబార్ హర్ష, గ్రామ రైతులు అశోక్, శ్రీనివాస్, రాయలింగు, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికం సంగమేశ్వరం

- ఎత్తైన కొండపై శివుని ఆలయం

- శివరాత్రి పర్వదిన సూర్య ప్రత్యేక కథనం

**తిర్యాని సూర్య మేజర్ న్యూస్**

శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శైవ క్షేత్రాలన్నీ రంగురంగుల పువ్వులతో విద్యుత్ కాంతి వెలుగులతో అందంగా ముస్తాబయ్యాయి కానీ ఈ శివాలయం ముస్తాబైనప్పటికీ చరిత్ర మరోలా ఉంది తిర్యాని మండలంలోని గుడిపేట గ్రామపంచాయతీకి సమీపన రెండు వాగులను దాటితే ఎత్తైన కొండ దట్టమైన అడవి ప్రాంతం ఉంటుంది. కొండ చివరన బలమైన శిలలతో శివుని ఆలయం దర్శనమిస్తుంది. విభూది దారుడు,నాగాబారుడు, ముక్కంటి ఈశ్వరుడు, సంగమేశ్వరుడు ఎల్లప్పుడు తమను కాపాడుతూ ఉంటాడని ఈ ప్రాంత ప్రజలు విశ్వసిస్తూ ఉంటారు. రెండు వందల సంవత్సరాల క్రితం ఆవులను మేపడానికి కొండపైకి వెళ్లిన ఆవుల కాపరులకు శివాలయం కనిపించగా వారు గ్రామస్తులతో తెలపడంతో అందరు వెళ్లి చూడగా పెద్ద ఆలయం దర్శనమిచ్చింది అప్పుడు వారు ఈ ఆలయాన్ని శివాలయంగా గుర్తించి అప్పటి నుండి ఆదివాసులు పూజలు నిర్వహిస్తున్నారని కొందరు చెప్పుకొస్తున్నారు.

### చరిత్ర వివరాలు

తెలుసుకుంటే ఈ ఆలయం క్రీస్తు శకం 17 వందల సంవత్సర కాలం నాటిదై ఉంటుందని, కొంతమంది ఆదివాసి గురువులు చెప్పున్నారు. ఈ ప్రాంతాన్ని పాండు వేణు ఖలీ అని అంటారని ఈ ప్రాంతంలో పాండవులు స్థిర నివాసం ఏర్పాటు చేసుకొని పరిపాలించారని అనంతరం గోండురాజులు పరిపాలించగా వారి కాలంలో ఈ ఆలయంలో అంచనా బాదుబా అనే ఋషి ఉండేవాడని, అతనికి నాభి ఉండకపోయేదని అతను ఇక్కడ పూజలు నిర్వహిస్తూ ఉండేవాడని తెలుస్తుంది గ్రామంలోని ప్రజలకు ఏ అప్పద వచ్చినా ఋూషి దగ్గరికి వెళ్లి వారి సమస్యలు పరిష్కరించుకునే వారని ఆదివాసి గురువులు చెప్పున్నారు. ఈ ఆలయంలో మొదటగా ఏడు దీపాంతాలు గుర్తులు కలిగిన ఒక రాయి ఉండేదని,దాంతో ఇక్కడి ఆదివాసులు శివరాత్రి రోజు కాకుండా దీపావళి మరుసటి రోజు రాత్రంతా భజన కార్యక్రమాలు నిర్వహించి తెల్లవారుజామున ప్రత్యేక పూజలు నిర్వహించేవారని తెలిపారు.

ఓ రోజు శివుడు గ్రామంలోని ఓ పెద్దమనిషి కలలో కనిపించి తనకు శివరాత్రి పర్వదినాన తన ప్రతిమ ను ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించాలని తన ఆలయం పేరు సంగమేశ్వర ఆలయంగా నామకరణం చేయాలని సూచించడంతో 2000 సంవత్సరంలో ఇక్కడ ఆదివాసీలు శివపార్వతుల విగ్రహాలతో పాటు ఇతర దేవతామూర్తుల విగ్రహాలను ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. అప్పటినుండి ప్రతి శివరాత్రికి ఇక్కడ ప్రత్యేక పూజలు భజనలు నిర్వహిస్తూ వస్తున్నారు. ప్రతి శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం, క్రీడా పోటీలు నిర్వహిస్తున్నారు. సమీప ప్రజాప్రతినిధులు ఆలయ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్నారు.

### కోనేరు నీరు ఔషధం

పాండవ రాజులు ఈ ప్రాంతంలో స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్నప్పుడే ఈ ఆలయం తో పాటు కోనేరు నిర్మాణం చేపట్టి ఉంటారని ఆదివాసి గురువులు చెప్పున్నారు. పూర్వంలో కోనేరు పెద్దగా ఉన్నప్పటికీ కాలక్రమేనా కూరుకు పోతుందని వారి పేర్కొన్నారు. కోనేరులోని నీరు ఔషధ గుణం కలిగి ఉంటుందని ఈ నీరు తాగితే రోగాలు దరిచేరవని గురువులు తెలిపారు. ఏ కాలంలోనైనా కోనేరులో నీటినివ్వలు పుష్కలంగా ఉంటాయని ఈ కోనేరు నీరు కొండ కిందికి ఊటల దార ప్రవహించి రెండు వాగులుగా ప్రవహిస్తున్నాయని ఇక్కడ ప్రజలు చెప్పున్నారు.



### ఆహ్లాద దాయకం సంగమేశ్వర ఆలయ పరిసరం -భీమ్రావు గ్రామస్తుడు

కొండపైన సంగమేశ్వర స్వామి ఆలయ పరిసరాల్లో ఆహ్లాద దాయకం ఉంటుందని గ్రామస్తుడు భీమ్రావు తెలిపారు. పాండవు రాజుల పరిపాలన కోటలు,ఋషులు నివాసం ఏర్పరచుకున్న గృహాలు, ప్రకృతి సిద్ధమైన శిలలు, చూపరులను మంత్రముగ్ధులను చేస్తాయని తెలిపారు.



## బుగ్గ జాతర ఏర్పాట్లను పరిశీలించిన మంచిర్యాల డిసిపి భాస్కర్

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 25, సూర్య మేజర్ న్యూస్:**

మహాశివరాత్రి సందర్భంగా బుధవారం బెల్లంపల్లి మండలంలోని




బుగ్గ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో జరిగే జాతర ఏర్పాట్లు మంగళవారం సాయంత్రం మంచిర్యాల డిసిపి భాస్కర్ పరిశీలించారు. జాతరకు వచ్చే భక్తులకు ఎక్కడ ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని పోలీసులకు సూచించారు. బెల్లంపల్లి పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో జరిగే బుగ్గ జాతరలో బందోబస్తు నిర్వహణ కోసం ఏసీపీ ఏ.రవికుమార్ నేతృత్వంలో ముగ్గురు సీఐలు, 8 మంది ఎస్ఐలు, 120 మంది పులి సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. భక్తులు కూడా పోలీసులకు సహకరించి జాతర విజయవంతానికి సహకరించాల్సిందిగా డిసిపి కోరారు. డిసిపి వెంట ఏసిపి రవికుమార్, సిఐలు సయ్యద్ అఫ్జలుద్దిన్, దేవయ్యలతో పాటు తాళ్ల గురజాల ఎస్.ఐ రమేష్ ఉన్నారు.

## పూలే దంపతుల సమగ్ర సమాచారాన్ని తెలుగులో ప్రచురించండి - డిప్యూటీ సీఎంనీ కోరిన మాలి మహా సంగ జాతీయ నేతలు

**ఆదిలాబాద్ ఫిబ్రవరి 25,సూర్య మేజర్ న్యూస్**

మహాత్మ జ్యోతిరావు పూలే దంపతులు మరాఠీలో రాసిన సమగ్ర సమాచారాన్ని తెలుగులోకి ప్రముఖ సాహితీవేత్త హిందీ భాషా సేవా సమితి జిల్లా అధ్యక్షులు, అఖిల భారతీయ మాలీ మహా సంఘం రాష్ట్ర



అధ్యక్షులు సుకుమార్ పెట్కులే తెలుగులో అనువాదం చేయడం ప్రారంభించారు.మహాత్మ జ్యోతిరావు పూలే,సావిత్రిబాయి పూలేల సమగ్ర సమాచారాన్ని తెలుగు పాఠకుల కోసం తెలుగు భాషలో ప్రచురించి తెలుగు రాష్ట్రాల ప్రజలకి అందించేలా కృషి చేయాలని అఖిల భారతీయం మాలి మహా సంఘం జాతీయ అధ్యక్షులు విలాస్ రావు పాటిల్ నేతృత్వంలోని మాలి మహ సంగ నాలుగు రాష్ట్రాల ప్రతినిధులు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కను మహాత్మ జ్యోతిరావు పూలే ప్రజా భవన్ హైదరాబాద్‌లో ఇటీవల కలిసి అభ్యర్థించారు. సత్యశోధత్ రఘునాథ్ డోక్ పూణే పూలే దంపతులపై రాసిన మరాఠీ హిందీ భాష పుస్తకాలను ,సుకుమార్ పెట్కులే రాసిన తెలుగు భాష పుస్తకాలను ఉపముఖ్యమంత్రికి అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్, తెలంగాణ రాష్ట్రాల మాలి మహా సంగ ప్రతినిధులు పాల్గొన్నారు.

## తెలంగాణ గ్రామీణ బ్యాంకులో ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు

**నస్పూర్, ఫిబ్రవరి 25, సూర్య మేజర్ న్యూస్:**

నస్పూర్ తెలంగాణ గ్రామీణ బ్యాంకు సీతారాంపల్లి బ్యాంకు మేనేజర్ నరసింహస్వామి ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు 2025 కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించినారు.రాబోయే మహిళా దినోత్సవం సందర్భంగా, మహిళలకు సంబంధించిన ఆర్థికపరమైన విషయాల నిర్వహణ గురించి, తెలియజేశారు. ఈ సందర్భంగా, శాఖ నిర్వహణ అధికారి నరసింహ స్వామి మాట్లాడుతూ ఉద్యోగాలు చేసే మహిళలకు, గృహిణులకు, వ్యాపారం చేసుకునే వాళ్లకు, బ్యాంకులలో పొదుపు చేసుకుంటే, కుటుంబ అవసరాలకు పని చేస్తుందని, ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ, విలాసవంతమైన ఖర్చులను తగ్గించుకోవాలని అన్నారు. డబ్బులు ఉన్నచో స్థిరాస్తి లాంటివి కొనుక్కోవాలని, అప్పుడు ఆర్థికపరంగా ఉన్నత స్థితికి, చేరుకుంటారని అన్నారు.ఉద్యోగస్తులైన మహిళలు, తమ జీతం ద్వారా కుటుంబ అవసరాలను తీర్చుకుంటూ, పొదుపులను పెంచుకోవాలని, పెట్టుబడులకోసం కొంత డబ్బు మిగుల్చుకోవాలని, అత్యవసరాల కోసం మరికొంత డబ్బును ఉంచుకోవాలని, వీటన్నింటినీ తెలంగాణ గ్రామీణ బ్యాంకు సీతారాం పల్లి శాఖలో వివిధ రకాలైన పొదుపు ఖాతాలను నిర్వహించుకోవడం వలన, పొదుపు చేసుకోవచ్చని అన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన, దేశాన్ని సమగ్ర అభివృద్ధి వైపు నడిపిస్తుందని, అన్నారు. పురుషులకు సమానంగా స్త్రీలు నిలుస్తున్నారని, ఆ దిశగా స్త్రీలందరూ,ఇంకా శ్రమించాల్సిన అవసరం ఉందని అన్నారు. రాబోయే మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు ఖాతాదారులైన మహిళలు,బ్యాంకు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





## పదవ తరగతి విద్యార్తర్థులకు పరీక్షల పై అవగాహన కల్పించిన యం.పి.డి.ఒ

**లక్ష్మణచందా, ఫిబ్రవరి25,సూర్య మేజర్ న్యూస్.**



మండలంలోని పీచరా జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో విద్యార్థులకు యం.పి.డి.ఒ రాధా రాథోడ్ మార్చి నెల 21న ప్రారంభమయే పదవ తరగతి పరీక్షలపై అవగాహనా కలిల్పించడం జరిగింది. విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా,మానసిన ఉల్లాసంతో, ప్రశాంతంగా పరీక్షలు వ్రాసి, అధిక ఉత్తీర్ణతతో పాస్ అవ్వాలని ఆమె పేర్కొన్నారు. అలాగే పాఠశాలలోని మధ్యాహ్నభోజనశాలను పరిశీలించి పిల్లలకు నాణ్యమైన భోజనం పెట్టాలని సిబ్బందిని ఆదేశించారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కృష్ణ, ఉపాధ్యాయులు ఉన్నారు.

## సమస్యలకు తావు లేకుండా మహాశివరాత్రి ఏర్పాట్లు - సీఐ నరేందర్

**లక్షెట్టిపేట, ఫిబ్రవరి 25, సూర్య మేజర్ న్యూస్:**

మహాశివరాత్రి వేడుకల్లో భక్తసంద్రానికి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పకడ్బందీగా భద్రత ఏర్పాట్లు చేస్తున్నామని లక్షెట్టిపేట సీఐ నరేందర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. శివరాత్రి సందర్భంగా గోదావరి నది వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా సీఐ నరేందర్ మాట్లాడుతూ.. నీటిమట్టం ఎక్కువగా ఉన్నందున లోతట్టు ప్రాంతాలు భక్తులు స్నానాలకు వెళ్లకూడదని, గోదావరి వద్ద గజ ఈత గాళ్లను అందుబాటులో ఉంచామన్నారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ప్రతీక సిబ్బందిని కూడా అందుబాటులో ఉంచడం జరుగుతుందన్నారు. భక్తులు దొంగల బారిన పడకుండా తమ వస్తువులను జాగ్రత్తగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ నరేందర్ తో పాటు ఎస్సై సతీష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకుడికి సన్మానం

**ఇచ్చోడ, ఫిబ్రవరి 25, సూర్య మేజర్ న్యూస్..**

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం రాజనీతి శాస్త్ర అధ్యాపకుడు డా. కొండ గోవర్ధన్ ఇటీవల ఉస్మానియా యూనివర్సిటీ నుంచి రాజనీతి శాస్త్రంలో " పొలిటికల్ పార్టిసిపేషన్ అండ్ పొలిటికల్ అవేర్నెస్ ఆఫ్ గ్రాస్ రూట్స్ లెవెల్ లీడర్షిప్ ఇన్ అదిలాబాద్ డిస్ట్రిక్ట్" అనే అంశంపై పరిశోధన పూర్తి చేసి డాక్టరేట్ పొందినందున కళాశాల ప్రిన్సిపల్ బి.శంకర్ ఆధ్వర్యంలో అధ్యాపకులు, విద్యార్థులు శాలువా తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శంకర్ మాట్లాడుతూ మా కళాశాల అధ్యాపకులు కొండ గోవర్ధన్ దేశంలోనే ప్రతిష్టాత్మకమైన ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పొందడం కళాశాలకే గర్వకారణమని, రాజనీతి శాస్త్ర పరిశోధన విద్యార్థులకు మరింత ఉపయోగపడాలని ఆకాంక్షిస్తూ, ఇంకా ఉన్నత స్థితికి చేరుకోవాలని కొనియాడారు.డా.కొండ గోవర్ధన్ మాట్లాడుతూ ఈ డాక్టరేట్ రావడం నా జీవితంలో ఒక మైలురాయి గ్రామీణ ప్రాంత నాయకత్వం మీద చేసిన నా పరిశోధన సమాజానికి మేలు చేస్తుందని ఈ పరిజ్ఞానం ఉపయోగించుకొని ముందుకు వెళ్తానని చెప్పడం జరిగింది. మాది అదిలాబాద్ జిల్లాలోని నెరడిగొండ మండలంలో గల మారుమూల ప్రాంతం అయిన (గుత్పలా ) గ్రామం. చిన్నప్పటినుంచి నాకు చదువు అమ్మమ్మ ఊరు అయినా గిర్నూర్, కౌటా, బోత్,నిర్మల్ ఇంటర్మీడియట్ డిగ్రీ చదివి ఆపై హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటీలో పీజీ చేయడం జరిగింది. ఇప్పుడు నా పరిశోధనకు డాక్టరేట్ రావడం జీవితంలో మరువలేని ఘట్టమని డాక్టర్ కొండ గోవర్ధన్ తెలిపారు.

## రేషన్ డీలర్ పై 6ఏ కేసు నమోదు

**కాగజ్‌నగర్ ,సూర్య మేజర్ న్యూస్**

కొమురం భీం జిల్లాలో పిడిఎస్ బియ్యం అక్రమ రవాణాలో భాగం అయిన రేషన్ డీలర్ పై 6-ఏ కేసు నమోదు.ఈనెల 11.02.2025 న హుడికిలి,సిర్పూర్ టి వద్ద పట్టుబడిన 208 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం




కేసులో పోలీసులు,టాస్క్ ఫోర్స్,సివిల్ సప్లై వారి విచారణలో వెలుగులోకి వచ్చిన నేరుగా గన్నీ బ్యాగులను తరలించిన బీబ్రా(దాహెగాం మండలం) రేషన్ డీలర్ పై మంగళవారం ఎన్ఫోర్స్మెంట్ డీటీ శ్రీనివాస్,మండల ఆర్ ఐ శృతితో కలిసి కేసు నమోదు చేయడం జరిగింది.ఇట్టి రేషన్ షాప్‌ను బినామీగా నడుపుతున్న తణుకు శ్రీనివాస్ పై బినామీ కేసు,పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాలో భాగం అయినందుకు ఆతరైజ్డ్ డీలర్ అయిన కనక లక్ష్మీ పై 6-ఏ కేసు నమోదు చేసి తదుపరి చర్యలకై పై అధికారులకు నివేదిక సమర్పించినట్టు వారు తెలిపారు.

### ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో బిజెపి జోరు

**సారంగాపూర్, ఫిబ్రవరి 25 సూర్య మేజర్ న్యూస్**

సారంగాపూర్ మండలంలోని జాం ఆలూరు చించోలి బి ధని కౌట్ల కుప్టి రామ్ సింగ్ తండా గ్రామలలో మండల బిజెపి నాయకులు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ



ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు అంజిరెడ్డి, మల్క కొమరయ్య లకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు కాల్వ నరేష్,మాజీ మండల అధ్యక్షులు కరిపె విలాస్, రామ్ శంకర్ రెడ్డి,చెన్న రాజేశ్వర్, నర్సయ్య చిన్నయ్య తిరుమల చారి, ఆడెపు మహేందర్, నర్సయ్య,తుల మహేందర్, రామ్ లింగ రెడ్డి, దేవన్న, మహేష్,దయాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఏఐఎఫ్టీయూ నూతన రాష్ట్ర కార్యవర్గం ఎన్నిక

## - రాష్ట్ర కార్యదర్శిగా మేకల పోచమల్లు

**శ్రీరాంపూర్, ఫిబ్రవరి 25, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఆర్ కె 6 కృష్ణ కాలనీకి చెందిన మేకల పోచమల్లును రాష్ట్ర కార్యదర్శిగా నియమించడం జరిగినది. ఏఐఎఫ్టీయూ రాష్ట్ర ముఖ్యుల సమావేశం ఏఐఎఫ్టియు గోదావరిఖని ఆఫీసులో నిర్వహించుకోని, భవిష్యత్ కార్యచరణ రూపొందించుకొని సంఘటిత కార్మిక వర్గానికి పోరాటాల పిలుపునివ్వడం జరిగింది. దీనిలో భాగంగా ఏఐఎఫ్టియు రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ఈనెల25న రాజ్యలక్ష్మీ గార్డెన్ మార్కండేయ కాలనీ గోదావరిఖనిలో కార్మిక, కర్షక, ఐక్యత సాధించి.కార్పొరేటీకరణ, కాంట్రాక్టు కరణ దోపిడిపై కార్మిక సమస్యల పైన నిర్వహించుకుని నూతన రాష్ట్ర కమిటీని అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా మల్లేశం, గొల్ల అంజయ్యతో పాటు 20 సభ్యులతో నూతనంగా రాష్ట్ర కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో ఏఐఎఫ్టియు నాయకులు రాయమల్లు, టి. రత్న కుమార్, జి. రాములు, ఎం. రామస్వామి, పి. రామస్వామి, బి. యాకయ్య, అరుణోదయ నాయకులు పల్లె లింగయ్య,జనగాం చిన్నయ్య,సిహెచ్. యాకూబ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

### జిల్లాలోని మున్సిపాలిటీలలో అన్ని రకాల పన్నుల

# వసూలు ప్రక్రియను త్వరిత గతిన పూర్తిచేయాలి

### - జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్



**నిర్మల్ ఫిబ్రవరి 25, సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలోని మున్సిపాలిటీలలో అన్ని రకాల పన్నుల వసూలు ప్రక్రియను త్వరిత గతిన పూర్తిచేయాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు.మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా మున్సిపల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని నిర్మల్, ఖానాపూర్, బైంసా మున్సిపాలిటీలలో వాణిజ్య, నీటి, వ్యాపార ప్రకటనల పన్నుల వసూలు వంద శాతం పూర్తి చేయాలన్నారు. మున్సిపాలిటీల వారీగా పన్ను వసూలు లక్ష్యం, ఇప్పటి వరకు పూర్తి చేసిన పన్ను వసూలు వివరాలను మునిసిపాలిటీల వారిగా అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎక్కువ మొత్తంలో పన్నులు కట్టకుండా ఉన్న వారి జాబితాను సిద్ధం చేసి, అందులోని మొదటి వంద మందికి రెడ్ నోటీసులను జారీ చేయాలన్నారు. ఇప్పటివరకు రెడ్ నోటీసులు జారీ చేసిన వారి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ వాణిజ్య సముదాయాల అద్దెలు వసూలు చేయాలన్నారు. వాణిజ్య లైసెన్సుల పునరుద్ధరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ లు జాదవ్ కృష్ణ, రాజేష్ కుమార్ లు, నిర్మల్ మున్సిపాలిటీ డిఈ హరిభువన్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### పట్టభద్రుల ఎన్నికల్లో

### భాజాపా అభ్యర్థి అంజిరెడ్డిని గెలిపించండి

**మందమర్రి, ఫిబ్రవరి 25, సూర్య మేజర్ న్యూస్.**

ఈనెల 27న జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి అంజిరెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని భాజపా శ్రేణులు పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలో ఉమ్మడి కరీంనగర్- నిజామాబాద్ -మెదక్ అదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాజాపా అభ్యర్థిని గెలిపించాలని



ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు మార్త కుమారస్వామి మాట్లాడుతూ తెలంగాణలో బిజెపిని ఒక్కసారైనా అధికారంలోకి తీసుకురావాలనేది లక్షలాది మంది ఆశయమన్నారు. ఆచరణ సాధ్యం కానీ, అమలు చేయలేని హామీలతో అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ మోసం చేసిందని, పట్టభద్రుడు ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిని గెలిపించి కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని అన్నారు. భాజపా ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఆశీర్వదించాలని పట్టభద్రులను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల కన్వీనర్ రొడ్డ మోహన్, పచన్ ప్రభారీలు పైడిమల్ల అరుణ్ కుమార్, జె రాణి, జి గంగ, పి లలిత, సిహెచ్ చంద్ర మౌళి, దుర్గం సత్యంబాబు, కర్రెవుల వినయ్, శ్రీనివాస్, ఎస్ అశోక్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులకు భోజనం ప్లేట్స్, వాటర్ బాటిల్స్ పంపిణీ

**మందమర్రి, ఫిబ్రవరి 25, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి మండలం దుబ్బపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పాత బస్టాండ్ కు చెందిన మణికంఠ మెటల్ మర్చంట్ యజమాని అగుల్ల తిరుమలేష్, శ్రీవచ సేవ సంస్థ సభ్యులతో కలసి బాల బాలికలకు భోజనం ప్లేట్స్, వాటర్ బాటిల్స్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు చంద్రకాంత్ మాట్లాడుతూ పేదలకు ఆస్తి అనేది చదువు ఒక్కటేనని, ప్రతి ఒక్కరూ చదువుకుని తమ గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. అన్ని వర్గాల ప్రజల కోసం శ్రీవచ సేవ సంస్థ ఆధ్వర్యంలో సహాయం చేసిన దాతల ద్వార సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సహాయ సహకారం అందించిన తిరుమలేష్ ను శ్రీవచ సేవ సంస్థ తరపున చంద్రకాంత్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



### ఆయిల్ పామ్ బిందు సేంద్రియ పరికరాలను

### పరిశీలించిన బీవీ రమణ

**సారంగాపూర్, సూర్య మేజర్ న్యూస్**



ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ అధికారి బి. వి. రమణ సారంగాపూర్ మండలంలోని ఆలూరు,బోరిగాం గ్రామాల్లో ఉద్యానశాఖ నుండి రాయితీతో ఇచ్చిన ఆయిల్ పామ్ తోటలను బిందు సేంద్రీయ పరికరాలను పరిశీలించి. రైతులకు ఎరువులు నీటి యాజమాన్యం గురించి వివరించి వేసవిలో మొక్కల యాజమాన్యం గురించి వివరించడం జరిగిందని తెలిపారు. ఈయన వెంట ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ అధికారులు అలియా ఫాతిమా సాదుల మౌనిక పామ్ క్లస్టర్ ఆఫీసర్ కృష్ణ రెడ్డి రైతులు పాల్గొన్నారు.



### ప్రైవేటు కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ ఆదర్శ పాఠశాల

### - పదోవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు పార్టీ

### - ప్రిన్సిపాల్ సారా తస్నీమ్

**మందమర్రి, ఫిబ్రవరి 25, సూర్య మేజర్ న్యూస్.**

ప్రైవేటు కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలు ఆదర్శంగా నిలుస్తున్నాయని ప్రిన్సిపాల్ సారా తస్నీమ్ అన్నారు. మంగళవారం మందమర్రి పట్టణంలోని తెలంగాణ మోడల్ పాఠశాలలో తొమ్మిదవ తరగతి, ఇంటర్ మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులు పదోవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు (సయొనారా) సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాలకు, విద్యార్థులకు మధ్య ఉన్న అనుబంధానికి ఈ కార్యక్రమం నిదర్శనంగా నిలిచింది. ఈ ప్రయాణాన్ని చిరస్మరణీయంగా మార్చడంలో అమూల్యమైన కృషిచేసిన తమ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలుపుతూ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సందడి చేస్తూ ప్రదర్శించిన చిరస్మరణీయమైన సాంస్కృతిక ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సార తస్నీమ్ మాట్లాడుతూ పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు ఒత్తిళ్లకు లోను కాకుండా, పట్టుదల, ఏకాగ్రతతో చదివితే సాధించలేనిది ఏదీ లేదని, మంచి ఫలితాలు సాధించి ఉన్నత స్థాయికి చేరాలని, పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని సూచించారు. విద్యార్థులతో పాటు అనుభవజ్ఞులైన 25 మంది ఉపాధ్యాయులు నిరంతరం విద్యార్థులకు మంచి బోధన అందిస్తున్నారని, వారి కృషితోనే ప్రైవేటు కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా మంచి ఫలితాలను సాధిస్తూ ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలు ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. రాష్ట్రంలో 194 మోడల్ పాఠశాలలు ఉన్నాయని, రాష్ట్రంలోనే మొదటి స్థానంతో మన పాఠశాల పేరు మారు మ్రోగాలని, ప్రతి ఒక్క విద్యార్థి జిపిఏ సాధించి మందమర్రి మోడల్ పాఠశాల పేరును ఇతర పాఠశాలలకు ఆదర్శంగా నిలపాలని ఆకాంక్షించారు. విద్యార్థులు పాఠశాలలో చదువుకున్న సమయంలో వారు సాధించిన విజయాలు, ఎదుగుదలపై గర్విస్తూ వారి భవిష్యత్తు ప్రయత్నాలకు శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా రానున్న విద్య సంవత్సరానికి 6 వ తరగతిలో ప్రవేశానికి గాను 100 సీట్లకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం మార్చ్ 10 వ తారీకు వరకు గడువు పొడగించడం జరిగిందని, ఇట్టి సదవకాశాన్ని మండలంలోని ప్రజలందరు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, 400 మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎమ్మార్వో దిలీప్ కుమార్

**లక్షెట్టిపేట, ఫిబ్రవరి 25, సూర్య మేజర్ న్యూస్:**

పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో ఈ నెల 27 న నిర్వహించనున్న పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్




కేంద్రాలను ఎమ్మార్వో కుమార్ దిలీప్ కుమార్, సీఐ నరేందర్ సంబంధిత అధికారులతో మంగళవారం పరిశీలించారు. అనంతరం ఎమ్మార్వో మాట్లాడుతూ ఈ నెల 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. పోలింగ్ సమీపిస్తున్న నేపథ్యంలో ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకుండా గట్టి నిఘా పెట్టాలని, డబ్బు, మద్యం, ఇతర ఆభరణాలు పరికరాల ద్వారా ఓటర్లను ప్రభావితం చేయకుండా జాగ్రత్త పడాలని, ఎప్పటికప్పుడు దాడులు నిర్వహిస్తూ వాటిని నిరోధించాలన్నారు. ఎన్నికల నిబంధనలు తప్పకుండా పాటించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వోతో పాటు సీఐ నరేందర్,ఎస్సై సత్తీష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ముగిసిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

**సారంగాపూర్, ఫిబ్రవరి 25 సూర్య మేజర్ న్యూస్**

సారంగాపూర్ మండలంలోని తాండ్ర. జి, సారంగాపూర్ గ్రామం లో పట్టభద్రుల భరోసా పేదల పెనిమిది





అభివృద్ధికి సారథి విద్యా వ్యవస్థ పట్ల పట్టు కలిగిన విద్యావేత్త ఉమ్మడి ఆదిలాబాద్ –నిజామాబాద్– మెదక్ –కరీంనగర్ పట్టా భద్రుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ అధినేత వూట్కూరు నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పట్టభద్రులను కోరడం జరిగిందనీ సమాజాభివృద్ధి ధ్యేయంగా ఉద్యోగ కల్పన లక్ష్యంగా అజెండాగా మంచి పేరున్న వ్యక్తి ఉమ్మడి నాలుగు జిల్లాల అభివృద్ధి కొరకు పాటుపడతాడనీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బింగి పోతన్న అన్నారు.తాండ్ర. జి గ్రామంలో పట్టభద్రులను కలిసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని గత 14 నెలల కాలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వచ్చిన తర్వాత మొదటి ప్రాధాన్యత ఉద్యోగులపై చూపిన ఘనత ఆయనదనీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 55000 ఉద్యోగాలు భర్తీ చేశారని . ఎమ్మెల్సీ ఎన్నికల్లో నరేందర్ రెడ్డి గెలిచిన తర్వాత పట్టభద్రులకు మరియు ఉద్యోగస్తులకు మొదటి ప్రాధాన్యత దక్కుతుందని కాంగ్రెస్ పార్టీ తరపున కోరడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ సారంగాపూర్ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ సాక్ పెల్లి సురేందర్, మాజీ సర్పంచ్ ఎదులాపురం సూర్యం, మాజీ ఉపసర్పంచ్ కత్తెర పాక భూమేష్, కాంగ్రెస్ నాయకులు బజార్ చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రవేట్ సెక్యూరిటీ గార్డ్స్‌కి డిపెండెంట్ ఉద్యోగాలు వర్తింప చేయాలి

**శ్రీరాంపూర్, ఫిబ్రవరి 25, సూర్య మేజర్ న్యూస్:**

ప్రైవేటు సెక్యూరిటీ గార్డ్స్ సమస్యలపై శ్రీరాంపూర్ ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ జక్కా రెడ్డి కి మంగళవారం సాయంత్రం బిఎంఎస్ శ్రీరాంపూర్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ నాతాడు శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించడం జరిగినది. ప్రైవేటు సెక్యూరిటీ గార్డ్స్ అనారోగ్యం కారణము వల్ల గాని మరి ఏ ఇతర కారణాల వల్ల గాని ఉద్యోగం వదిలి వెళితే వారి స్థానంలో మరొకరికి అవకాశం కల్పించగలరని, ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ ఇతర సమస్యల గురించి వారి దృష్టికి తీసుకువెళ్లడం జరిగినది, ఈ కార్యక్రమంలో కట్కూరి సతీష్ జాయింట్ సెక్రెటరీ, మిట్టపల్లి మొగిలి, కలవన స్వామి, నీరటి సురేష్, దేవ దామోదర్, ఇందూరి నరేష్,మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో శ్రీకాంత్ రెడ్డి

**మావల,ఫిబ్రవరి 25,సూర్య మేజర్ న్యూస్**

ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అల్ఫోర్స్ డా. వి. నరేందర్ రెడ్డికి మద్దతుగా మంగళవారం మావల గ్రామంలో, 12వ వార్డు న్యూ హౌసింగ్ బోర్డ్ కాలనీలో తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరుగుతూ పట్టభద్రులను కలుసుకుని మొదటి ప్రాధాన్యత



ఓటువేసి నరేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరడం జరిగింది ఈ సందర్భంగా బోరంచు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ నరేందర్ రెడ్డి ఎన్నో విద్యాసంస్థల్లో వేలాదిమందికి విద్యను అందించి వారి ఉన్నత స్థితికి బాటలు వేయడం జరిగిందని అన్నారు ఆయన గతంలో ప్రజల కోసం చేసిన సేవలను, భవిష్యత్తులో అమలు చేయబోయే అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు అయన అభ్యర్థిత్వం ప్రజా సంక్షేమానికి అనుకూలమని అన్నారు. అలాగే, యువత హక్కుల పరిరక్షణ, అభివృద్ధి కార్యక్రమాలకు పట్టం కట్టే నాయకుడిగా నరేందర్ రెడ్డి ని ప్రజలు ఆదరించాలని తద్వారా పట్టభద్రులకు ప్రభుత్వ పక్షాన అండగా నిలిచే అవకాశం ఉంటుందన్నారు ఈ ప్రచార కార్యక్రమంలో మావల మండలాధ్యక్షుడు ధర్మపురి చంద్రశేఖర్, మావల యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు వేముల, వైస్ ఎంపీపీ అట్ల గోవర్ధన్ రెడ్డి, అడెల్లు, లక్ష్మన్న, దినేష్, హక్కిపలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం పర్యటన విజయవంతం

**మంచిర్యాల క్రైం,సూర్య మేజర్ న్యూస్**

సీఎం పర్యటనలో భాగంగా ఆదివారం మంచిర్యాలలో ఏర్పాటుచేసిన మహాసభకు ప్రజలు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేసినందుకు పేరుపేరునా ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు



తెలుపుకుంటున్నానని ఎమ్మెల్యే ప్రేమ్సాగర్ రావు అన్నారు. మంగళవారం ఆయన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇలాగే పొట్టభద్రుల ఎమ్మెల్సీ ఎలక్షన్లో కూడా కాంగ్రెస్ పార్టీకి అందరూ అండగా నిలిచి గెలిపించాలన్నారు . కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపర్చిన అన్ని హామీలను శరవేగంగా పూర్తి చేసేందుకు కృషి చేస్తుందని అన్నారు. గతంలో టిఆర్ఎస్ తెలంగాణ రాష్ట్రాన్ని అప్పులమయం చేసిందని వాటిని అధిగమించి ప్రారంభించిన పనులను సకాలంలో పూర్తి చసేందుకు సైనికుడిలా ముందుకు వెళ్తున్నామని గర్వపడ్డారు. మెడికల్ కాలేజీ, మాతా శిశు సంరక్షణ కేంద్రాలు నిర్మాణ పనులు ఏ ప్రభుత్వంలో లేని విధంగా విధులను మూడు షిఫ్టులుగా విభజించి రాత్రింబవళ్లు శ్రమించి త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నాము అన్నారు. ఇచ్చిన హామీప్రకరం మహాశివరాత్రి నాడు మంచిరాల పుష్కర ఘాటు వద్ద మహాప్రస్థానం ప్రారంభోత్సవం చేయనున్నామని వివరించారు.

# ఐక్యమత్యమే మహాబలం

### -పెరిక సంఘం జిల్లా అధ్యక్షులు ముత్యం రాజయ్య

**తిర్యాణి ఫిబ్రవరి 26 సూర్య మేజర్ న్యూస్**

ఐక్యమత్యమే మహాబలం అని కలిసి ఉంటేనే హక్కులు సాధించుకోగలుగుతామని పెరిక సంఘం జిల్లా అధ్యక్షులు ముత్యం రాజయ్య అన్నారు. మంగళవారం రోజున ఆయన ఆధ్వర్యంలో ఆ సంఘ భవన నిర్మాణ స్థలంలో మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు తిర్యాని మండల పెరిక సంఘం అధ్యక్షులుగా చుంచు శ్రీనివాస్ (టెంట్) ఉపాధ్యక్షులుగా యోలగతి వెంకటేష్, పెట్టం మల్లేష్, ప్రధాన కార్యదర్శిగా ముత్తే నరసయ్య, కార్యదర్శిగా పెట్టం రామన్న, కోశాధికారిగా ముత్యం బుచ్చన్న గౌరవ అధ్యక్షులుగా కోన మల్లేష్ కిలిశెట్టి శంకర్ల తో పాటు మండల యూత్ కమిటీ అధ్యక్షులుగా బొడ్డు రవీందర్ ప్రధాన కార్యదర్శిగా అంకతి శ్రావణ్ కార్యవర్గ సభ్యులను గ్రామ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు చుంచు శ్రీనివాస్ మాట్లాడుతూ. సంఘ సభ్యులకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారం సంఘ సభ్యుల వెన్నంటే ఉంటానని తెలిపారు. సంఘ బలోపేతం కోసం అనునిత్యం కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెరిక సంఘ నాయకులు చుంచు శ్రీనివాస్, బుద్దే విజయ్, మేడిశెట్టి వెంకటేశం, బుద్దే శేఖర్, చంద్రమౌళి, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు



## బాల్య వివాహం చేద్దామని ఆలోచన కూడా వద్దు

### - జిల్లా బాలల సంరక్షణ అధికారి రాజేంద్రప్రసాద్

**అదిలాబాద్,ఫిబ్రవరి 25మేజర్ సూర్య న్యూస్:**

బాల్య వివాహాల గురించి ఎందుకు తెలియజేస్తున్నామంటే బంధువులు, తల్లితండ్రులు తక్కువ వయసు ఉన్న పిల్లలకు పెళ్లి చేద్దామని ఆలోచనలు




వస్తూ ఉంటాయని అలా ఆలోచన రావద్దంటే బాగా కష్టపడి చదువుకొని తమ కాళ్ళపై నిలబడాలని జిల్లా బాలల సంరక్షణ అధికారి రాజేంద్రప్రసాద్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో షూర్ ఎన్జీవో ఆధ్వర్యంలో బాల్య వివాహం, బాల కార్మికులు, బాలల అక్రమ రవాణా, బాలలపై లైంగిక వేధింపులు అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా బాలల సంరక్షణ అధికారి రాజేంద్రప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎంత కష్టమొచ్చినా చదువును మధ్యలో ఆపివేయకుండా చదువుకుంటూ పోవాలని విద్యార్థులకు సూచించారు. బాగా చదువుకుంటే పెళ్లి చేయాలని తల్లిదండ్రులకు వచ్చిన ఆలోచన కూడా మళ్లీ రాదన్నారు. మహిళా సాధికారత జిల్లా కోఆర్డినేటర్ యశోద మాట్లాడుతూ..18 ఏళ్ల లోపు పిల్లలందరి కోసం పనిచేయడానికి కోసం రాష్ట్రంలో చాలా వ్యవస్థలు ఉన్నాయన్నారు. అందులో ఒకటి షూర్ ఎన్జీవో అన్నారు. గ్రామంలో ఎక్కడైనా బాల్యవివాలు జరిగిన, చేస్తున్న ఎవ్వరు కూడా భయపడకుండా 1098 నెంబర్ కు ధైర్యంగా ఫోన్ చేయాలని సూచించారు. సమాచారం చెప్పిన వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. అనంతరం సఖి కేంద్రం నిర్వాహకురాలు సరస్వతి మాట్లాడుతూ ఒకవేళ తక్కువ వయసులో పెళ్లయిపోయింది ఇప్పుడేం చేయాలని బాధపడకుండా 181 హెల్ప్ లైన్ నెంబర్ కు ఒక్క ఫోన్ చేస్తే చాలు అన్నారు. ఆ పెళ్లి చెల్లుబాటు కాదని దానికోసం వివిధ రకాల చట్టాలు ఉన్నాయని తెలియజేశారు. 18 ఏళ్లు దాటి మెచ్యూరిటీ వచ్చిన తర్వాత జరిగిన పెళ్లి పై పూర్తి అధికారం నిర్ణయం ఆడపిల్లకే ఉంటుందన్నారు. అనంతరం బాల్యవివాహాల నిర్మూలనకై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎం లలిత కుమారి, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ సతీష్,షూర్ ఎన్జీవో డిస్టిక్ కో ఆర్డినేటర్ కె. వినోద్, చైల్డ్ సిబ్బంది ఉన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతి ప్రధానం

**బోథ్, ఫిబ్రవరి 25,సూర్య మేజర్ న్యూస్**

బోథ్ మండల కేంద్రంలోని లాల్ పీచ్‌లో స్థానిక మాజీ సర్పంచ్ సురేందర్ యాదవ్ చేతుల మీదుగా క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతి ప్రధానం చేశారు ఇచ్చోడ మండలం చెందిన క్రికెట్ క్రీడాకారులకు ప్రథమ బహుమతి, ద్వితీయ బావుమతి బోథ్ మండలానికి చెందిన క్రికెట్ క్రీడాకారులకు అందించారు స్థానిక సర్పంచ్ సురేందర్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి ఒక్క క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తితో తమ యొక్క లక్ష్యాన్ని గమ్యాన్ని చేరుకోవడానికి అనునిత్యం క్రీడలను కసరత్తు చేయాల్సి ఉంటుందని బోద్ నియోజర్గంలోని యువత తమ యొక్కసత్తా చాటడానికి ఎమ్మెల్యే అనిల్ జాధవ్ యొక్క ఆశయాలను నెరవేర్చడానికి కృషి పట్టుదలతో ముందుకు వెళ్తారని సురేందర్ యాదవ్ అన్నారు.



# బెల్లంపల్లి శాంతిఖని లాంగ్ వాల్ ప్రాజెక్టు పై మార్చి 6న ప్రజాభిప్రాయ సేకరణ

**- శాంతిఖని-2 పాత బొగ్గు గనిని ఓపెన్ కాస్ట్ చేసే ప్రసక్తే లేదు.**

**- మందమర్రి ఏరియా జీఎం జీ.దేవేందర్ స్పష్టీకరణ**



**బెల్లంపల్లి, ఫిబ్రవరి 25, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి పట్టణంలోని శాంతిఖని లాంగ్ వాల్ ప్రాజెక్టు భూమి ధృవీకరణ కొరకు వచ్చే నెల మార్చి 6న శాంతిఖని పాత బొగ్గుగని ఆవరణలో ఉదయం 11 గంటలకు ప్రజాభిప్రాయసేకరణ నిర్వహిస్తునట్లు మందమర్రి ఏరియా జీఎం జీ.దేవేందర్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం రోజున బెల్లంపల్లి పట్టణంలోని శాంతిఖని ప్రాజెక్టు అధికారికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లడారు. ఈ ప్రజాభిప్రాయ సేకరణ తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి నిజామాబాద్ ఆధ్వర్యంలో జరుగుతుందని జీఎం తెలిపారు. 1954లో ప్రారంభించిన ఈ బొగ్గుగని ప్రస్తుతం దాదాపు 18 మిలియన్ టన్నుల బొగ్గు నిక్షేపాలు ఉన్నాయని, వాటిని లాంగ్ వాల్ ప్రాజెక్టు ద్వారా వెలికి తీసేందుకు ఆకెనపల్లి గ్రామ సమీపంలో 681.23 హెక్టార్ల భూమిలో 1.167 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేస్తున్నట్లు జీఎం వెల్లడించారు. అంతేకాకుండా శాంతి ఖని -2 పాత బొగ్గు గనిని సింగరేణి సంస్థ ఓపెన్ కాస్ట్ చేసే ప్రసక్తి లేదన్నారు. ఈ వియంపై వస్తున్న పుకార్లను ప్రజలు నమ్మవద్దని జీఎం స్పష్టం చేశారు. శాంతిఖని లాంగ్‌వాల్ ప్రాజెక్టు కార్యకలాపాల కోసం ఎలాంటి అదనపు భూమి అవసరం లేదని జీఎం తెలిపారు. దీనివల్ల ప్రజలకుపర్యావరణానికి ఎలాంటి నష్టం వాటిల్లదని అన్నారు. 2018 మార్చి6 ప్రకారం పునర్ ధ్రువీకరణ విభాగం కింద పర్యావరణ అనుమతులు తీసుకునేందుకు శాంతిఖని గని లాంగ్ వాల్ ప్రాజెక్టు గా అభివృద్ధి చేసేందుకు దాదాపు 800 మంది కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశ్యంతోనే ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహిస్తున్నట్లు జీఎం పేర్కొన్నారు. మార్చి 6న ఉదయం 11 గంటలకు శాంతిఖని ఆవరణలో జరిగే ప్రజాభిప్రాయ సేకరణకు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, ప్రాంతీయ పర్యావరణ, కాలుష్య నియంత్రణ మండలి అధికారి పాల్గొంటారని జీఎం వివరించారు. ఈ విలేకరుల సమావేశంలో మందమర్రి ఏరియా ఎస్‌వో టూ జీఎం విజయ ప్రసాద్, పర్యావరణ అధికారి వెంకట్ రెడ్డి, ఏరియా పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, శాంతిఖని ప్రాజెక్ట్ అధికారి మహ్మద్ ఖదీర్, ఐఈడీ అధికారి రాజన్న, మందమరి ఏరియా సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ రవి,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ని గెలించాలి -ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు

**మంచిర్యాల టౌన్, ఫిబ్రవరి 25,సూర్య మేజర్ న్యూస్ :**

కాంగ్రెస్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి ని మర్చి 27 న జరిగే ఎన్నికలలో భారీ మెజారిటీ తో గెలిపించాలని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు మంగళవారం తన నివాసం లో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశం లో కోరారు. ఈ సందర్భంగా ప్రేంసాగర్ రావు మాట్లాడుతూ సోమవారం మంచిర్యాల జిల్లా నస్పూర్ లో జరిగిన కాంగ్రెస్ పట్టభద్రుల ఆత్మీయ సభ ను విజయవంతం చేసినందుకు ప్రజలకు, పట్టభద్రుల కు, కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సోమవారం జరిగిన సభ వేదిక గా మంచిర్యాల నియోజకవర్గం కు కావలసిన, రావలసిన పనులు,నిధులు అని సమాకురుస్తానని హామీ ఇచ్చారని అన్నారు.ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయం లో ఇచ్చిన ఆరు గ్యారంటీ లలో చాలా వరకు హామీలు అమలు చేసిందన్నారు. మంచిర్యాల నియోజకవర్గం లో తాను ఇచ్చిన హామీలు కూడా అధిక శాతం అమలు చేసానని అన్నారు.పట్టభద్రుల ఈ అభివృద్ధి చూసి తమ ఓటు కాంగ్రెస్ పార్టీ కి వేయాలని కోరారు.అభివృద్ధి లో కాంగ్రెస్ పార్టీ తో ఏ పార్టీ కూడా పోటీ పడలేదని అన్నారు. రైతు రుణ మాఫీ పైన బీ ఆర్ ఎస్ తప్పుడు ప్రచారం చేస్తుందని అన్నారు. 84శాతం రైతులుకు రుణ మాఫీ అయిందని అన్నారు.బీ ఆర్ ఎస్ రుణ మాఫీ అయినా 84శాతం రైతుల గురుంచి కాకుండా,రుణ మాఫీ కానీ 16శాతం రైతుల గురించి మాట్లాడుతూ ప్రజలను తప్పు దోవ పట్టించాలని చూస్తుందన్నారు.పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి ని చూసి, ఓటు వేయాలని కోరారు.ఈ సమావేశం లో డి సీ సీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ, కాంగ్రెస్ నాయకలు పాలుగోన్నారు.

## ఘనంగా మోడల్ స్కూల్ వార్షికోత్సవం

**గుడిహత్నూర్: ఫిబ్రవరి 25 మేజర్ సూర్య న్యూస్**

మండల కేంద్రంలో ని మోడల్ స్కూల్ వార్షికోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించుకున్నారు ఆయన ముఖ్యఅతిథిగా ఎం ఈ ఓ రాథోడ్ ఉదయ్ రావు హాజరయ్యారు ఈ సందర్భంగా ఎంఈఓమాట్లాడుతూ విద్యతోపాటు చిన్నతనం నుంచి విద్యార్థులు క్రమశిక్షణతో ఉండాలని అట్లాంటప్పుడే రానున్న రోజులలో ఉన్నత శిఖరాలను అధిగరోహిస్తారని సృష్టం చేశారు విద్యతో పాటు చిన్నారుల తల్లిదండ్రులు క్రీడాలలో కూడా పాల్గొనేలా ప్రోత్సహించాలని చిన్నారుల ప్రతిభను ముందే గుర్తించాలని అన్నారు అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఆరే శ్రీనివాస్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్, మాధవి, ఉపాధ్యాయులు రమేష్, జై కుమారి సాగర్, లచ్చిరాం కుమార్ ,పాఠశాల సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## సీనియర్లకు వీడుకోలు పలికిన జూనియర్ విద్యార్థులు

**జన్నారం, ఫిబ్రవరి 25, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండల కేంద్రంలో గల శ్రీ రాఘవేంద్ర కరిమల జూనియర్ కళాశాల విద్యార్థులు మంగళవారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఇంతకాలంపాటు కలిసి మెలిసి ఆప్యాయంగా పలకరించుకుంటూ కాలం గడపడం సంతోషంగా ఉన్నప్పటికీ కళాశాలను వదిలి పై చదువుల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లడం బాధగా ఉందని జూనియర్ విద్యార్థులు భావోద్వేగానికి లోనయ్యారు. ఈ సందర్భంగా రాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ ఎర్ర చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకొని పై చదువుల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లడం బాధగా ఉన్నా చదువు అనేది ముఖ్యమని, ఎక్కడ ఉన్న ఆయురారోగ్యాలతో ఉండాలని, కళాశాలలో ఇంతకాలం పాటు నిర్వహించిన ఆటపాటల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల కరస్పాండెంట్ ఎర్ర సంపత్, డీన్ హేమలత షిండే, కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మణ్, జయరాణి హై స్కూల్ ప్రిన్సిపల్ మధుసూదన్, వివేకానంద పాఠశాల ప్రిన్సిపల్ సతీష్, రాఘవేంద్ర లిటిల్ హాన్స్ ప్రిన్సిపల్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

**- బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ విజయ భాస్కర్.**

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 25, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి ఏరియా గోలేటి సింగరేణి స్కూల్ విద్యార్థులు పదవ తరగతి పలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఎం.విజయ భాస్కర్ అన్నారు. మంగళవారం స్కూల్ ఉపాద్యాయులు, విద్యార్థులు జిఎం కార్యాలయంలో కలిసారు. పూల మొక్కను బహూకరించారు. ఈ సందర్భంగా జిఎం స్కూల్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు భోదించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అంతకు ముందు రెబ్బెన సిఐ బుద్ద స్వామి, ఎస్ఐ చంద్రశేకర్ లు జీఎమ్ ను మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్క అందజేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రెడ్డిమల్ల తిరుపతి, సీనియర్ పర్సనల్ అధికారి డి.ప్రశాంత్, ప్రధానోపాద్యయులు రవితేజ, వ్యాయామ ఉపాద్యాయుడు కె.భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలి.

**- ఎంపిడివో ప్రవీణ్ కుమార్.**

**వాంకిడి ఫిబ్రవరి 25సూర్య మేజర్ న్యూస్**

జాబ్ కార్డు కలిగిన ప్రతీ ఒక్కరు ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడివో ప్రవీణ్ కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని నవేగూడ గ్రామ పంచాయతీ పరిధిలో చేపట్టిన ఉపాధి పనులను పరిశీలించారు. కొలతల ప్రకారంగా పనులు చేస్తే ప్రతీ రోజు రూ.300 కూలీ వేతనం వస్తుందని. ఈ లెక్కన వారానికి రూ.1800 సంపాదించుకునే అవకాశం ఉందని అన్నారు. ఎండలు పెరుగుతున్న దృష్ట్యా ఉదయం త్వరతగా పనులకు వెళ్లి ఎండలు ముదరక ముందే ఇంటికి చేరుకోవాలని సూచించారు. అనంతరం నర్సరిని పరిశీలించారు. ఆయన వెంట ఏపివో శ్రావణ్ కుమార్, ఈసి మోసిన్ ఉన్నారు.

## పాలనలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలం - బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు, మల్కాజ్ గేరి ఎంపీ ఈటెల రాజేందర్

**మంచిర్యాల టౌన్, ఫిబ్రవరి 25,సూర్య మేజర్ న్యూస్ :**

రాష్ట్రాన్ని పాలించడంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలమైందని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు, మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు.మంచిర్యాల జిల్లా బీజేపీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన పత్రిక విలేకరుల సమావేశంలో ఈటెల రాజేందర్ పాలుగోన్నారు.ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓడిపోతామని భయంతోనే నిన్న రేవంత్ రెడ్డి మూడు జిల్లాలో పర్యటించి బీజేపీ పార్టీ పై విషం కక్కారని అన్నారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు.నిరుద్యోగ యువతను,ఉపాధ్యాయులను,ఉద్యోగులను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా మోసం చేసిందని విమర్శించారు.పట్టభద్రులు, ఉపాధ్యాయులు ఈ నెల 27 న జరిగే ఎన్నికల్లో బిజెపి పార్టీకి ఓటు వేయాలని కోరారు.కేసిఆర్ నిజస్వరూపం తెలవడానికి 9 సంవత్సరాలు పడితే రేవంత్ రెడ్డి నిజస్వరూపం తెలపడానికి 9 నెలలే పట్టిందన్నారు. భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థులుగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా అంజిరెడ్డి,టీచర్ ఎమ్మెల్సీలుగా మల్కా కొమరయ్య, పులి సరోత్తం రెడ్డి పోటీ చేస్తున్నారు.నిరుద్యోగులు గ్రాడ్యుయేట్లు టీచర్లు లెక్చరర్లు మీరంతా మేధావులు.అన్ని విషయాలపట్ల అవగాహన ఉన్నవారు.తెలంగాణ సమాజం పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీని గెలిపించి ఒక సంకేతాన్ని ఇచ్చి,దిక్సూచిగా నిలిచిందన్నారు. ఆ ప్రజల అభిప్రాయం మేరకు గ్రాడ్యుయేట్, టీచర్స్ కూడా బీజేపీకి ఓటు వేయండి అని కోరారు.ఈ రెండు పార్టీలు మాకు వద్దు బీజేపీ కావాలని ప్రజలు కోరుకుంటున్నారు అని అన్నారు.ఇప్పుడు జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రజల నిర్ణయాన్ని,ప్రజల ఆలోచనను బలపరిచే విధంగా మీ తీర్పు ఉంటుందని భావిస్తున్నాము అన్నారు.317 జీవో తీసుకొచ్చి కేసీఆర్ టీచర్లకు కంటిమీద కునుకు లేకుండా చేశారు అన్నారు.భార్య ఒక దగ్గర, భర్త ఒక దగ్గర,పుట్టిన జిల్లా ఒకటి, పని చేసే జిల్లా మరొకటి ఇలా కెసిఆర్ నరకం చూపించారు అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ప్రభుత్వం రాగానే ఈ జీవో ని సరిచేస్తామని హామీ ఇచ్చింది అన్నారు .ఆ పని చేయక టీచర్ల దగ్గరికి వెళ్లే ముఖం లేక డైరెక్ట్‌గా అభ్యర్థిని పెట్టలేదు అన్నారు.టీచర్లు లెక్చరర్లు మీ సమస్యలు,317 జీవో,సిపిఎస్ పెన్షన్ విధానం,రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్,ఐదు డిఏల పెండింగ్,మీకు ఇస్తా అన్న హెల్త్ కార్డులు,పదివేల స్కూల్లో హెడ్మాస్టర్ పోస్టులు, ఫీజు రియంబర్స్మెంట్ బాకీలు,ఏ ఒక్కటి కూడా నెరవేర్చకుండా టీచర్లను మరోసారి మోసం చేసింది కాంగ్రెస్ అన్నారు.ఎవరు గెలిచినా మేము కాంగ్రెస్ కు పోతామని మాట్లాడుతున్నారు అన్నారు.గ్రాడ్యుయేట్, టీచర్స్ సమస్యల పట్ల కొట్లాడే పార్టీ భారతీయ జనతా పార్టీ ఒక్కటే అన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రియాంక గాంధీ చేత నిరుద్యోగులకు పాలసీని ప్రకటించారు అన్నారు.అధికారంలోకి వస్తే నిరుద్యోగులకు నాలుగు వేల భృతి ఇస్తామన్నారు అన్నారు.2లక్షల కొత్త ఉద్యోగాలు నింపుతామన్నారు.

10 లక్షల రూపాయల వరకు ఇంట్రెస్ట్ ఫ్రీ రుణాలు ఇస్తామన్నారు అన్నారు.పాత ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ లకు అపాయింట్మెంట్ లెటర్స్ ఇస్తున్నారే,తప్ప కొత్త ఉద్యోగాలు ఇవ్వలేదు అన్నారు.ఇవన్నీ అర్థమయ్యే రేవంత్ రెడ్డి నిన్న వచ్చి వారు గెలిచే పరిస్థితి లేదు అని తేల్చిచెప్పారు అన్నారు.ఈ ఒక్క ఎమ్మెల్సీ గెలిస్తే ఏంటి ఓడితే ఏంటి,గెలిచిన ఓడిన నా ప్రభుత్వానికి వచ్చే ప్రమాదం ఏం లేదని చెప్పి ఆయన మాట్లాడారు అన్నారు.ఈ ప్రభుత్వం ఎప్పుడు పతనమైనా, వచ్చే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీనే విజయం సాధిస్తుంది,మోడీ అండదండలతో కేంద్ర ప్రభుత్వం ఆర్థిక పరిపుష్టితో గొప్పగా రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది అన్నారు.ఎక్కడికక్కడే కూడబల్కొని ప్రలోభాలను,సోషల్ మీడియా తప్పుడు ప్రచారాలను,డబ్బు ప్రవాహాన్ని అడ్డుకొని ధర్మాన్ని,న్యాయాన్ని గెలిపించండి అని కోరారు.ఈ సమావేశం లో గోమాస శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్,రఘునాథ్ వెరబెల్లి,గుజ్జుల రామకృష్ణ రెడ్డి,రజనీష్ జైన్, రావుల రామనాథ్, పెద్దపల్లి పురుషోత్తం,తుల ఆంజనేయులు,జోగుల శ్రీదేవి, అమిరిశెట్టి రాజు,పల్లి రాకేష్,తదితరులు పాల్గొన్నారు.

## బాలశక్తి కార్యక్రమం ద్వారా విద్యార్థులకు కళ్ళజోళ్ళు పంపిణీ

**ముధోల్ 25 ఫిబ్రవరి, సూర్య మేజర్ న్యూస్ :**

భైంసా పట్టణంలోని తెలంగాణ మైనారిటీ బాలుర పాఠశాలలో కంటి సమస్యలున్న తొమ్మిదో తరగతి విద్యార్థులకు కళ్ళజోళ్లను పంపిణీ చేశారు.అనంతరం ప్రిన్సిపాల్ ఎం.ఏ జబ్బర్ మాట్లాడుతూ బాలశక్తి కార్యక్రమం ద్వారా విద్యార్థులలో ఉన్న కంటి చూపు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినయ సేవలు అమోఘమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఏం.ఎ జబ్బర్,వైస్ ప్రిన్సిపాల్ గంధం సాయినాథ్,మెడికల్ ఆఫీసర్ మతిన్, నర్సింగ్ ఆఫీసర్ చాతరాజు దీప్తి,తదితరులు ఉన్నారు.

